# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

**An Autonomous Institution**

**Report on**

# Workshop on Excel for MBA 1st Year Students

**Conducted by Department of Management Studies**

**8-13 December 2014**






**Submitted by: Dr. D. Pradeep Kumar, Professor & Head, Department of Management Studies**

A Workshop on Excel is conducted by the Department of Management Studies for MBA 1st year students during 8 to 13 December, 2014. Students were divided in to two batches ie:- (8 to 10 December for A and C Sections), (11 to 13 December for B Section and interested faculty from all departments).

**Mr. Ravi Kumar** from **www. Excelsage.org** has come as a resource person. He has covered several mathematical formulas like RandBetween, Referencing, Conditional Formatting, Vlookup, Index Match, CountIfs, SumIfs, Pivot Table, Offset, Charting and Sorting were explained with relative examples. Students have participated actively with zeal to learn. There was a two way communication between resource person and students. Every doubt of student is answered patiently by the resource person. Students have learned managing thousands of records with a small mathematical formula. Also they have learnt building of a formula in a step wise process.

Finally students have given feedback that workshop was helpful to them to excel in their life. Also the resource person was very happy for the hospitality that we have provided to him. He said that MITS is one of the dearest colleges that he arrived in his life. The workshop has come to an end on 13th evening by proposing the vote of thanks by S. Ismail.

# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

## An Autonomous Institution

**Press Release**

ఆంధ్రప్రభ 9.12.2014

### మిట్స్‌లో మైక్రోసాఫ్ట్ ఎక్సెల్‌పై అవగాహన సదస్సు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రీసోర్స్ పర్సన్

**మదనపల్లె రూరల్ డిసెంబర్ 8 (ఆంధ్రప్రభ)** మదనపల్లె సమీపంలోని అంగళ్ళు వద్ద గల మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబిఏ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మైక్రోసాఫ్ట్ ఎక్సెల్ అను అంశంపై అవగాహనా సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ సదస్సుకు రిసోర్స్ పర్సన్‌గా ఎక్సెల్లెన్స్‌కి చెందిన రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంబిఏ విభాగాధిపతి డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి అవగాహనా సదస్సులు నూతనమైన ఆలోచనలకు మరియు బోధనా అంశాలలో వినూత్న పద్ధతులకు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు ఇటువంటి సదస్సులలో పాల్గొనడం వలన నూతన అంశాలను సులభంగా తెలుసుకోవడంతో పాటు డేటా అనాలసిస్ మరియు ఎక్సెల్ అను అంశాలలో పట్టు సాధించవచ్చని అన్నారు. అంతేకాక ఎక్సెల్ నేర్చుకోవడం భవిష్యత్‌కు చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్, వైస్ ప్రిన్సిపల్ హంపమ్మ, ఎంబిఏకు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.

ఈనాడు 9.12.2014

### నూతన ఆలోచనలే అభివృద్ధికి మూలం

**కురబలకోట, న్యూస్‌టుడే:** నూతన ఆలోచనలే అభివృద్ధికి మూలమని ఎక్సెల్ సేజ్ కంపెనీ ప్రతినిధి రవి అభిప్రాయపడ్డారు. మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం మైక్రోసాఫ్ట్ ఎక్సెల్‌పై ఎంబీఏ విభాగం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవగాహన సదస్సులు, సెమినార్లలో పాల్గొనడంతో విద్యార్థుల్లో కొత్తకొత్త ఆలోచనలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ ఆలోచనలతో ముందుకు వెళితే కెరీర్‌లో ఉజ్వల భవిష్యత్తును సాధించవచ్చునని స్పష్టం చేశారు. కంప్యూటర్ రంగంలో మైక్రోసాఫ్ట్ ఎక్సెల్‌కు అధిక ప్రాధాన్యం ఉందన్నారు. దీనిపై అవగాహన కల్పించడమే కాకుండా విద్యార్థులకు ప్రయోగాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మైక్రోసాఫ్ట్ ఎక్సెల్ గురించి అవగాహన కల్పిస్తున్న విషయజ్ఞానులు రవి

ఆంధ్రజ్యోతి TELUGU DAILY 9.12.2014

### డేటా అనాలసిస్‌పై నైపుణ్యంతో ఉద్యోగాలు సొంతం

**కురబలకోట:** విద్యార్థులు డేటా అనాలసిస్, ఎక్సెల్ విభాగాల్లో నైపుణ్యాలు ప్రదర్శిస్తే ఉద్యోగాలను సొంతం చేసుకోవచ్చని రిసోర్స్ పర్సన్ రవి పేర్కొన్నారు. సోమవారం మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ విద్యార్థులకు మైక్రోసాఫ్ట్ ఎక్సెల్ అంశంపై శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనలకు తగిన విధంగా బోధన అంశాల్లో ఈ సాఫ్ట్‌వేర్ ఎంతగానో దోహదపడతాయన్నారు. ముఖ్యంగా డేటా ఎనాలసిస్ విభాగంలో మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన విద్యార్థులు సంపూర్ణమైన విజ్ఞానాన్ని సంపాదించుకోవాలని సూచించారు. విద్యార్థులు వీటిపై పట్టు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, వైస్ ప్రిన్సిపాల్ హంపమ్మ, విభాగాధిపతి ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు శిక్షణతరగతులు నిర్వహిస్తున్న రవి

వార్త 9.12.2014

### మైక్రోసాఫ్ట్ ఎక్సెల్‌పై అవగాహన పెంచుకోవాలి

కురబలకోట, డిసెంబర్ 8 (ప్రభాతవార్త) : ఎంబిఏ విద్యార్థులు మైక్రోసాఫ్ట్ ఎక్సెల్‌పై అవగాహన పెంచుకోవాలని రిసోర్స్ పర్సన్ రవి అన్నారు. సోమవారం మండలంలోని అంగళ్ళు వద్ద ఉన్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మైక్రోసాఫ్ట్ ఎక్సెల్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ రవి, విభాగాధిపతి ప్రదీప్‌కుమార్‌లు మాట్లాడుతూ నూతన ఆలోచనలకు బోధనా అంశాలు, వినూత్న పద్ధతులకు ఈ అవగాహన సదస్సులు దోహదపడుతాయన్నారు. విద్యార్థులు ఇటువంటి సదస్సుల్లో పాలు పంచుకోవాలని కోరారు. డేటా అనాలసిస్, ఎక్సెల్ అనే అంశాలపై పట్టు సాధించుకోవడం వల్ల వారి భవిష్యత్తుకు పునాది వేసుకోవచ్చునన్నారు. సదస్సులో ప్రిన్సిపాల్ డాక్టర్ యువరాజ్, వైస్ ప్రిన్సిపాల్ హంపమ్మ, విభాగాధిపతులు, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం